ఘనంగా విజయదశమి వేడుకలు

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఉదయం నుంచి భక్తులు దుర్గాదేవి ఆలయాలకు వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. వాహనదారులు తమ వాహనాలకు పూజలు చేయించారు. ఎస్ రాయవరం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఏ.విభూషణరావు ఆయుధ పూజ నిర్వహించారు.

కార్మిక పక్షపాతి 'కన్నూరు'

విశాలాంధ్ర - కె.కోటపాడు : కార్మికుల సంక్షేమాన్ని కోరుతూ వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న శ్రీ రావులమ్మ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ నిర్వాహకులు కన్నూరు సూర్యనారాయణ అభినందనీయులని స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ ధనుంజయ్ అన్నారు. ప్రతి ఏడు లాగే ఈ సంవత్సరం కూడా దసరా పండగ సందర్భంగా తనతో పని చేస్తున్న సుమారు 80 మంది కార్మికులకు తన సొంత సొమ్ము సుమారు మూడు లక్షల రూపాయలతో గృహోపకరణాలైన స్టీల్, సిల్వర్ పాత్రలు, వస్త్రాలు, స్వీట్స్, ఆహారం ప్యాకెట్లను ఎస్సై ధనుంజయ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే తన ధ్యేయంగా భావిస్తూ కార్మిక కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఎంతో క్రమశిక్షణతో పనిచేస్తున్న కార్మికులు భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలన్నారు. కార్మికులకు ఏటా వస్తు వితరణ చేస్తున్న సూర్యనారాయణను ఈ సందర్భంగా ఎస్సై ధనుంజయ్ ప్రశంసించారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో సూర్యనారాయణకున్న మంచి పేరుకు నిబద్ధతగల మీ లాంటి కార్మికులు,నాణ్యత గల మీపనితనమే అని అన్నారు. శ్రీ సత్య సాయి భజన మండళ్ల మండల కన్వీనర్ కన్నూరు అప్పలనాయుడు మాట్లాడుతూ సుమారు 20 ఏళ్లుగా సూర్యనారాయణ తన తోటి కార్మికుల సంక్షేమం, భద్రత కోసం ఏటా లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోని వెంకటరావు, బందారు ఈశ్వరరావు, కశిరెడ్డి అప్పారావు, బందారు ఎర్రిబాబు, కశిరెడ్డి అప్పారావు, కళ్లెంపూడి దేముడుబాబు, కూండ్రపు శ్రీను, చుక్క దేముళ్ళు, గోగాడ దేముళ్ళు, చుక్క పవన్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్పీ ఆధ్వర్యంలో ఆయుధ పూజ

విశాలాంధ్ర - అనకాపల్లి : దసరా సందర్భంగా విధి నిర్వహణలో భాగంగా పోలీసులు నిత్యం వాడే ఆయుధాలు, వాహనాలకు శనివారం జిల్లా ఎస్పీ ఎం. దీపిక కుమారుడు మాస్టర్ తవిష్ తో కలసి పాల్గొని దుర్గామాత ఆశీస్సులతో పూజాలు నిర్వహించారు. దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, చెడుపై విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ రోజున ఆనవాయితీగా చేయు ఆయుధ పూజను వేద మంత్రాల నడుమ నిష్టతో, శాస్త్రోక్తంగా, ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా ఉపయోగించే పలు రకాల ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు చేసి, సిబ్బంది విధి నిర్వహణ లో క్షేమంగా ఉండాలని కోరుతూ అనకాపల్లి జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బంది ప్రజలకు, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజల భద్రత కొరకు శాంతి భద్రతల పరిరక్షణకు దృఢ సంకల్పంతో విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పోలీసు వ్యవస్థలో ఆయుధాలు ఒక భాగమని, ప్రతీ వ్యక్తి ఆయుధాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మనిషిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసే వాహనాలకు అంతే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే ప్రతీ ఏటా విజయదశమి సందర్భంగా ఆయుధ పూజను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది సఫలీకృతమవ్వాలని, జిల్లా పోలీసు శాఖ విజయవంతంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, వి.సత్తిరాజు, ఏ.ఆర్ డీఎస్పీ వి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు బాలసూర్య రావు, సతీష్, మన్మధరావు, నరసింహమూర్తి, ఎస్సైలు నాయుడు, ఆదినారాయణ ఇతర అధికారులు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీలకు పునరజ్జీవం..!!

విశాలాంధ్ర - చోడవరం : గ్రామ స్వరాజ్యం గ్రామ పంచాయతీల వల్లనే సాధ్యమవుతుందని గాంధీజీ అంటే, %౮% కాదు గ్రామ సచివాలయాల వల్లేనని గాంధీజీ చెప్పారని ప్రచారం చేసి.. జగన్ రెడ్డి పంచాయతీల్ని నిర్వీర్యం చేశారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయం ఉంటే దానికి పోటీగా గ్రామ సచివాలయాల్ని ఏర్పాటు చేసి పంచాయతీ నిధులను కూడా మళ్లించి, %౮% ప్రజలు ఎన్నుకున్న స్థానిక ప్రభుత్వాలను డమ్మీలను చేశారు. ఇప్పుడు ప్రభుత్వం మళ్లీ స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేసేందుకు సిద్ధం అయింది. గ్రామ, వార్డు సచివాలయాల వల్ల ప్రత్యేకంగా వచ్చే లాభాలేమీ లేవు. పంచాయతీ సిబ్బంది, .. ఇతర ప్రభుత్వ సిబ్బంది చేసే పనులను మాత్రమే చేసేవారు. అంటే.., డబుల్ మ్యాన్ పవర్ అయింది. అయితే వారితో పార్టీ పరమైన పనులు చేసుకోవడానికి ఉపయయోగించారు. కొత్త ప్రభుత్వం సచివాలయవ్యవస్థను ప్రజలకు జవాబుదారీగా ఉంచేందుకు సిద్ధమయింది. ఇందు కోసం సచివాలయాలవ్యవస్థను పంచాయతీలతో అనుసంధానం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ప్రక్రియను ప్రారంభించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలన్నీ రాజకీయ స్వార్థంతోనే తీసుకున్నవే. ప్రజల్ని భయభ్రాంతాలకు గురి చేయాలని వారిని గుప్పిట్లో పెట్టుకోవాలని వాలంటీర్లు, సచివాలయవ్యవస్థను తెచ్చి పెద్ద ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం చేశారు. ఇప్పుడా వ్యవస్థలు ఆరో వేలుగా మారాయి. వారి వల్ల పైసా ఉపయోగం లేకపోగా వందల కోట్ల ఖర్చు అవుతోంది. దీన్ని కరెక్ట్ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

ఉత్సాహంగా గుర్రాల పోటీలు

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో ధర్మవరం గ్రామంలోని గుర్రాల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. దసరా నవరాత్రుల్లో భాగంగా గ్రామస్తులు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ గుర్రాల పోటీలకు అనకాపల్లి జిల్లా నుండి కాకుండా వైజాగ్, కాకినాడ జిల్లా కోటనందూరు తదితర ప్రాంతాల నుండి వచ్చి పోటీల్లో పాల్గొన్నారు పోటీల్లో గెలిచిన వారికి నగదు రూపంలో బహుమతులు అందజేశారు. ఈ పోటీలు జరుగుతున్న నేపథ్యంలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రేక్షకులు వచ్చి పోటీలు తొలగించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మండల తెలుగు యువత అధ్యక్షులు సుంకర శ్రీను, ఉప సర్పంచ్ కలిగట్ల మాణిక్యం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆదిశక్తి మానసా దేవి ఆలయంలో దుర్గమ్మకు మకర తోరణం

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 92 వ వార్డు పద్మనాభ నగర్ టిట్కో హౌసింగ్ కాలనీ కొండపైగల ఆదిశక్తి మానసా దేవి ఆలయంలో దుర్గా నవరాత్రి వేడుకలు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో అమ్మవారికి పడిపూజ మహెూత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గన్నబాబు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారి ఉత్సవమూర్తులకు తయారు చేసిన మకర తోరణాన్ని ఆయన చేతుల మీదుగా అమ్మవారికి అలంకరణ చేయించారు ఆలయ ధర్మకర్త కట్టపెంటయ్య ఆధ్వర్యంలో జరిగిన నవరాత్రి వేడుకల్లో స్థానిక పెద్దలు నందవరపు సోములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అమ్మవారి భక్తురాలు మణి సారథ్యంలో భవానీలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి ప్రతిరోజు ప్రత్యేక పూజలు జరిపారు.

ఏపీలో అర్హులైన పేదలకు త్వరలో కొత్త రేషన్ కార్డులు

విశాలాంధ్ర - చోడవరం : రాష్ట్రంలో 4 వేల కొత్త రేషన్ దుకాణాల ఏర్పాట్లు, డీలర్ల పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు అధికార భోగట్టా. రేషన్‌కార్డులు పొందేందుకు ఆదాయ పరిమితి కూడా సడలింపు, రేషన్ కార్డు లేని అర్హులైన పేదలకు త్వరలోనే వాటిని మంజూరు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. రేషన్‌కార్డుల్లో పేరు మార్పు చేర్పులకు కూడా అవకాశం ఇవ్వనుంది. కుటుంబ సభ్యుల పేర్ల తొలగింపు, చేర్పు, కుటుంబాల విభజన, అడ్రస్ మార్పు, కార్డులను ప్రభుత్వానికి సరెండర్ చేయడం వంటి వాటిపైనా నిర్ణయం తీసుకోనున్నారు. రేషన్‌కార్డులు పొందాలంటే గ్రామీణ ప్రాంతాల్లో రూ. 10 వేలు, పట్టణ ప్రాంతాల్లో నెలవారీ ఆదాయం రూ. 12 వేలు మించకుండా ఉండాలని గత ప్రభుత్వం నిబంధనలు విధించింది. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రేషన్‌కార్డు కోల్పోయారు. ప్రభుత్వ పథకాలకు తామంతా దూరమయ్యామని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదాయ పరిమితిని పెంచి వారికి కూడా రేషన్ కార్డులు ఇవ్వాలని వారంతా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ విషయంలోనూ ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తిచేసుకున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. వచ్చే మంత్రివర్గ సమావేశంలో దానిపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. వాహనాల ద్వారా రేషన్ పంపిణీపైనా నిర్ణయం తీసుకోనుంది. ఖాళీగా ఉన్న ఆరువేల రేషన్ డీలర్ల ఖాళీలను భర్తీ చేయడంతోపాటు కొత్తగా 4 వేలకు పైగా దుకాణాలు ఏర్పాటు చేయనున్నారు.

అప్పలరాజుపురంలో ఘనంగా దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని అప్పలరాజుపురం లలితదేవి ఆలయంలో దసరా ఉత్సవాలను గ్రామస్తుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు మధ్యాహ్నం దేవాలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు సాయంత్రం జిల్లాస్థాయి ఎడ్ల పరుగు పందెం నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు అలాగే పలు గ్రామాలలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో సర్పంచ్ చుక్క అప్పలనాయుడు ఎంపీపీ కూరచా జయమ్మ నారాయణమూర్తి చుక్క స్వామినాయుడు చుక్క వెంకటరమణ కూరచా శ్రీను తదితరులు పాల్గొన్నారు

జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీలలో శ్రీ విద్యాంజలి విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - నర్సీపట్నం : రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విశాఖపట్నం హుడాపార్క్ నందు జరిగిన జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీలలో శ్రీ విద్యాంజలి స్కూల్ విద్యార్థి కామిరెడ్డి దుష్య సాత్విక్ అండర్ 7-9 కేటగిరి నుంచి రింక్ 250మీటర్లలో సిల్వర్,750మీటర్లలో బ్రాంజ్,రోడ్ రింక్ లో బ్రాంజ్ మెడల్స్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు.నవంబర్ 3నుంచి 6వరకు కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో ఆడతారు.ఇటీవల రాయపూర్ లో జరిగిన ఓపెన్ నేషనల్ స్కేటింగ్ పోటీలలో కూడా మంచి ప్రతిభ కనబర్చి బ్రాంచ్ మెడల్ సాధించినందుకు శ్రీ విద్యాంజలి స్కూల్ కరస్పాటెండ్ వై. శాంతి,స్కూల్ చైర్మన్ వై .అక్షజ్ కృష్ణ,స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏ.రామకృష్ణ అభినందనలు తెలిపారు.

దేవర మూవీ విలన్‌కు ఘన సత్కారం

విశాలాంధ్ర - అనకాపల్లి : జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర చిత్రంలో ఒక ప్రత్యేకమైన విలన్ పాత్రలో అద్భుతంగా నటించి అనకాపల్లికి దసరా ఉత్సవాలు భాగంగా విచ్చేసిన విలన్ తారక్ పొన్నప్ప (పశురా) అనకాపల్లి నందమూరి బాలకృష్ణ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు మళ్ళ సంతోష్, అభిమానులుపట్టణంలోని ప్రైవేట్ రెస్టారెంట్లో మర్యాదపూర్వకంగా కలుసుకొని శ్రీ నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మళ్ళ సంతోష్, తారక్ పొన్నప్ప (పశురా) తో మాట్లాడుతూ మేము ఎంతగానో అభిమానించే హీరో నందమూరి జూనియర్ ఎన్టీఆర్ దేవర చిత్రంలో ఒక ప్రత్యేక పాత్రలో కనువిందు చేసి త్వరలో మరల దేవర 2 తో రిలీజ్ కాబోతున్న చిత్రంలో కూడా ప్రత్యేకమైన పాత్రలో మీరు ఉంటారని తెలిసిందన్నారు.దసరా ఉత్సవాలు భాగంగా మీరు రావడం చాలా సంతోషకరం విషయమని తదుపరి రానున్న రోజుల్లో మా అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో తెరకెక్కిస్తున్న నూతన సక్సెస్ ఫుల్ డైరెక్టర్ నక్కిన త్రినాధరావు సారథ్యంలో అనకాపల్లి టైటిల్ పేరు మీద చిత్రం తీయడం అందులో మీరు కూడా మళ్లీ నటించడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మీ నటించే విధానం దేవర మూవీ లో చూసాం ఆల్రెడీ మీరు నటించిన చిత్రం దేవర చిత్రం ఎంతో ఘనవిజయం సాధించింది త్వరలో విడుదల కాబోతున్న అనకాపల్లి చిత్రం ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకంబిక అమ్మవారి ఆశీస్సులతో ఘనవిజయం సాధిస్తుందని మరెన్నో చిత్రాలతో సినీ అభిమాన ప్రేక్షకులు ఆదరణ పొందాలని రానున్న రోజుల్లో మరింత ఉన్న స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మద్దాల భీమేష్, బొడ్డెడ గిరీష్, సాయి, ప్రదీప్, మల్లిక్, సాయి, గణేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

రాజ రాజేశ్వరి అవతారంలో శ్రీ కనక దుర్గమ్మ

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ ఆవరణలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో శరన్న వరాత్రుల్లో భాగంగా పదవ రోజు శనివారం రాజరాజేశ్వరి అవతారంలో శ్రీ కనకదుర్గ దర్శనమిచ్చారు. విజయదశమి పర్వదినం సందర్భంగా శనివారం వేకువజాము నుండి అమ్మవారికి శ్రీ సూక్త విధానంలో పంచామృతములతో అభిషేకం, పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు, సహస్ర ఫలాలతో అమ్మవారు అలంకరణలో మహిళలు, భక్తులచే పూజలు అనంతరం రాజరాజేశ్వరి, దుర్గ హెూమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు పి.శివ కుమార్ శర్మ తెలిపారు. సాయంత్రం 8 గంటలు నుండి అమ్మవారు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలు పట్టణాలు నుండి భక్తులు ఇక్కడకు విచ్చేసి అమ్మవారికి మొక్కులు తీర్చుకుని, దుర్గాదేవిని దర్శించుకోవడం, భవాని దీక్షలు చేపట్టడం ఇక్కడి ప్రజలు నమ్మకం. దుర్గ దేవి దర్శనంకు వచ్చెడి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మోటార్ వర్కర్స్ యూనియన్ కమిటీ తెలియజేసారు. చుట్టుపక్కల గ్రామాలైన దామునాపల్లి, మైచర్లపాలెం, లక్ష్మీపురం తదితర గ్రామాల్లో నెలకొల్పిన దుర్గాదేవి విగ్రహాలు దీక్షాపరులైన భవాని భక్తులు ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా భక్తి శ్రద్ధలతో ఊరేగింపు జరిపి, నిమజ్జనం చేశారు.

వైభవంగా శతకంపట్టు కనకదుర్గ సంబరం

- తరలివచ్చిన సినీ ప్రముఖులు
- జనసంద్రంగా మారిన అనకాపల్లి

విశాలాంధ్ర - అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలోని గవరపాలెం శతకం పట్టు వద్ద ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి సంబరం శనివారం అత్యంత వైభవంగా సాగింది. ప్రతి ఏట అమ్మవారిని దర్శించుకుని భక్తులను, ప్రజలను ఉత్సాహపరచడానికి సిన ప్రముఖులు తరలివస్తూ ఉంటారు. అందులో భాగంగానే సినిమా హీరోస్ సందీప్ కిషన్, నక్కిన త్రినాధ్ రావు, లగడపాటి విక్రమ్ సహిదేవ్, హీరోయిన్ సంధ్య, తారక్ పొన్నాప్ప అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఉత్సవంలో పాల్గొని ప్రజలను ఉత్తేజపరిచారు.ఉదయం నుండి అమ్మవారి ఉత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు అనూహ్య ఏర్పాట్లు చేశారు .పెద్ద ఎత్తున

విద్యుత్ దీపాలతో అలంకరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది .పెద్ద పెద్ద విద్యుట్ సెట్టింగులు దారిపొడిగిన లైటింగ్ అబ్బురపరిచింది. సాయంత్రం నుండి సాగిన అమ్మవారి నవదుర్గల ఊరేగింపు కనుల పండుగగా సాగింది. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి నెహ్రూ చౌక్, మెయిన్ రోడ్ మీదుగా చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ ,చేపల బజార్, వన్ వే ట్రాఫిక్ నుండి గవరపాలెం వరకు సాగిన నవదుర్గల ఊరేగింపును తిలకించేందుకు ప్రజలు, భక్తులు బారులు తీరారు. అమ్మవారికి ఎదురేగి మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపు తిలకించేందుకు వచ్చిన భక్తులతో మెయిన్ రోడ్ కిటకిటలాడింది. పూర్వపు అధ్యక్షుడు దాడి జైవీర్ ఆధ్వర్యంలో మేల తాళాలతో నేల వేషాలతో ఊరేగింపు సాగింది. అలాగే గవరపాలెం పరిసర ప్రాంతాల్లో సుమారు 15 స్టేజ్ ప్రోగ్రాములు తిలకించేందుకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. దీంతో గవరపాలెం ప్రాంతం కిటకిటలాడింది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇటు నిర్వాహకులు అటు పోలీసులు పట్టణ సీఐ ఈ విజయ్ కుమార్

ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. చర్యలు చేపట్టడంతో ఉత్సవం సజావుగా సాగింది. ఈ కార్యక్రమంలో. ఆలయ శాశ్వత చైర్మన్, నిర్వాకులు కాండ్రేగుల నాయుడు, వ్యవస్థాపకులు పీ.వీ రమణ చైర్మన్ భీమరశెట్టి వరాహ నూకరాజు పర్యవేక్షణలో సంబరం అంబరాన్ని అంటింది అనడంలో సందేహం లేదు.

చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో కనీస వసతులు కరువు

దసరా సెలవులు తర్వాత తిరుగు ప్రయాణంలో బస్సులు లేక చుక్కలు చూసిన ప్రయాణీకులు

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం ఆర్టీసి కాంప్లెక్స్ నుండి నిత్యం వందలాది మంది ప్రయాణీకులు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రయాణిస్తుంటారు. ప్రయాణీకులు, దుకాణాలతో అత్యధిక ఆదాయం పొందుతున్న ఆర్టీసి కాంప్లెక్స్ లో ప్రయాణీకులకు కనీస వసతులు కరువయ్యాయి. అధికారులు, ఉద్యోగులు అశ్రద్ధ తో కాంప్లెక్స్ నేమ్ బోర్డ్ మరిచారు. ప్యాసింజర్ నిత్యం కిటకిట లాడే కాంప్లెక్స్ లో ప్రయాణీకులకు సరిపడ మరుగుదొడ్లు లేవు, ఉన్నవాటిని పరిశుభ్రం చేయక పోవడంతో దుర్వాసన, అపరిశుభ్ర వాతావరణంతో అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం వుందని ప్రయా ణీకులు ఆందోళన చెందుతున్నారు. త్రాగు నీరు లేక గుక్కెడు నీటికి దాహార్తి తో ప్రయాణీకులు అల్లా డుతున్నారు. దసరాకు స్పెషల్ బస్సులు లేక, సెలవులు అనంతరం తిరుగు ప్రయాణం అయ్యే వారికి బస్సులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. గతి లేక ప్రైవేటు ట్రావెల్స్ ను ఆశ్రయిస్తే, అధిక ధరలతో ప్రయాణీకుల జేబులు గుల్ల చేస్తున్నారు. చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ కు ఆదా యం ఫుల్లుగా వున్నను, అభివృద్ధి కనీస వసతులు లేక ప్యాసింజర్లు లబోదిబోమంటున్నారు. దసరా, పండుగ పర్వదినాల్లో ఆర్టీసి అధికారులు ప్రయాణీకులకు సరిపడ బస్సులు వేయక, ప్రైవేటు ట్రావెల్స్ కు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.